
కథ

# రమ్యమైన ఎండమావి

మంజుశ్రీ



రామదాసు మా అబ్బాయి స్నేహితుడు. చిన్నప్పుడు ఒక ఐదారేళ్లు వాళ్లు కలిసి చదువుకున్నారు. తరువాత వాళ్ల చదువులు వేరై వాళ్లు విడిపోయారు. అయినా వాళ్లు మద్రాసు నుంచీ, పిలానీ నుంచి విడివిడిగా వచ్చినా హైదరాబాద్‌లో కలిసి గడుపుతుండేవాళ్లు. ఒకవేళ ఒకరు వచ్చినపుడు ఒకరు రాలేకపోయినా స్నేహితుల ఇళ్లకు వెళ్లి అక్కడ తన స్నేహితుడి, అతడి తమ్ముళ్ల, చెల్లెళ్ల చదువు సంధ్యలు క్షేమ, సమాచారాలు కనుక్కుంటూ ఉండేవాళ్లు.

రామదాసు బొంబాయి ఐ.ఐ.టిలో కెమికల్ ఇంజనీరింగ్ చేయడానికి వెళ్లిన తర్వాత మాతో అతడికి కొంత చనువు తగ్గిపోయింది. మా అబ్బాయి కూడా పిలానీకి వెళ్లి ఇంజనీరింగ్ చేశాడు. వీళ్లిద్దరూ జీవికాజీవుల్లా ఉండేవాళ్లు. తరువాత అమెరికా చేరారు.

రామదాసు తల్లి చనిపోయింది. చివరి క్షణంలో రామదాసు ఇండియా వచ్చి తల్లికంట పడగలిగాడని తెలిసింది. నే నప్పుడు ఊళ్లో లేను. తర్వాత

# మహారథి మంగల్‌సింగ్



ఇటీవల ఢిల్లీలో మరో 'స్వతంత్ర సంగ్రామం' జరిగింది! ఒకప్పుడు సౌత్ బ్లాక్ నుంచి బ్రిటీష్ వాళ్లు పరిపాలన చేసుండొచ్చు. స్వతంత్రం వచ్చాక మన ప్రభుత్వం తమ మంత్రుల కార్యాలయాలను ఏర్పరచి పరిపాలన చేస్తుండవచ్చు. వాటిలో యావద్భారత దేశాన్ని సంరక్షించే రక్షణ మంత్రిత్వ శాఖ ఉండే ఉండవచ్చు. గత చరిత్రని లెక్కచేయని ఓ విచిత్ర 'సేన' ఈ మధ్య రక్షణ శాఖ కార్యాలయం మీదకి 'దండయాత్ర' చేసింది.

నోటీసులు లేవు. సంప్రదింపులు లేవు. ఆయుధాలంటే భయంలేదు. రాయబారులంటే నదురూ బెదురూ లేదు. శత్రుదేశాలను గడగడలాడించే జనరల్స్, బ్రిగేడియర్స్, లెఫ్టినెంట్ కల్నల్స్ లాంటి ఉన్నతాధికారులని అతిరథులని గడగడలాడించింది 'వానరసేన'!

వాళ్ల పూర్వులు రావణలంకనుంచి సీతను విడిపించడానికి శ్రీరామునికి సేవ చేశారు. కాని వాళ్లు మాత్రం రావణులై రక్షణ మంత్రి కార్యాలయాన్ని ఆక్రమించుకుని విధ్వంసం మొదలెట్టారు. అధికారులు భద్రంగా దాచుకున్న సీక్రెట్ డాక్యుమెంట్స్‌ని కూడా త్రవ్వి తీసి పక్కనున్న పార్కులోకి విసిరేసారు. విదేశ రాయబారులు అక్కడికి వస్తే వారిని అధికారులు ఆహ్వానించేదానికి ముందు వాళ్ల చేతుల్లోని ఫైళ్లు లాక్కుని అదరగొట్టారు. పక్కనే వున్న విదేశాంగ మంత్రిగారి ఆఫీసులో ఈ 'మంకీ బిజినెస్' ఏమిటని వేళాకోళంగా తీసుకునే వ్యవహారం కాదిది. రక్షణ శాఖ వారికే రక్షణ లేకుండా పోయింది కొన్ని నెలపాటు!

అంతకు ముందు మరికాస్త దూరంలో వున్న నిర్మాణ భవన్‌ని ముట్టడించి అక్కడి వాళ్ళని కొన్ని నెలలపాటు 'ఏడిపించు'కుతింది ఆ కోతి మూక! కర్రలతో అదిలించడం వృథా అయింది. కొందరి మీద పడి రక్కి రక్కి రక్తం వచ్చేలా చేశాయి. పళ్లు ఎర చూపించడమూ జరిగింది. వాటిని శుభ్రంగా తిని మళ్లీ లోపలికి వచ్చి కూర్చునేవి! నాటికి ఆటవిడుపు ఉద్యోగులకు ప్రాణ సంకటం! ఇలా రోజులు కాదు నెలలు గడిచాయి. ఆఖరికి అవి నిర్మాణ భవనాన్ని వదలిపెట్టింది ఎందుకంటే సౌత్‌బ్లాక్‌ని ఆక్రమించుకోడానికే! 'చిన్న ఉద్యోగుల్ని ఆటాడిస్తే గొప్పేముంది మంత్రుల చేతనే డాన్స్ చేయించాలి!' అని అనుకున్నట్లు ఆ వానరసేన సౌత్ బ్లాక్‌ని చుట్టు ముట్టింది!

దేశ సమస్యలని పరిష్కరించడానికి మంత్రులు, సెక్రటరీలు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. కాని, ఈ 'వానరసేన దండయాత్ర' నుంచి ఎలా బయటపడాలో ఎవరికీ అర్థం కాలేదు. ఏదోటి చేసి వాటిని తరిమెయ్యండని ఢిల్లీ పోలీసులకి ఆ బాధ్యత అప్పగించారు. ఈసారి బుర్రలు పగలగొట్టుకోవడం పోలీసుల పనయింది.

చివరికి వాళ్లలోనే ఒకరికి ఒక 'ఐడియా' వచ్చింది. పందు కోతులకీ కొండ ముచ్చులకీ జాతి వైరం ఉందని తెల్సి గప్‌చిప్‌గా ఓ కొండముచ్చుని రప్పించారు. అంతే! కొండ ముచ్చు రావడం తరువాయి ఒక్కొక్క పందు కోతి పారిపోవడం మొదలుపెట్టింది.

సౌత్ బ్లాక్‌లోని 'దండయాత్ర' నుంచి రక్షణ శాఖకి విముక్తి కలిగించిన ఆ కొండ ముచ్చు పేరు 'మంగల్ సింగ్'. బారత స్వతంత్ర సంగ్రామంలో ప్రాణాలర్పించిన మొదటి సమరయోధుని పేరు కూడా అదే కావడం చిత్రం! మరో మంగల్‌సింగ్ పుణ్యమా అని ఇటీవలి 'సౌత్‌బ్లాక్' వానరసేన ముట్టడి ముగిసింది.

ఈ సేవకని 'మంగల్‌సింగ్'కి (ట్రయినర్‌కి) అధికారులు రూ. 5000లు అందజేశారుట! ఎవరూ చేయలేని పనిని చేసి చూపించిన మంగల్‌కి అంత తక్కువ ప్రతిఫలం ముట్టచెప్పటం ఏం న్యాయంగావుంది? అయినా, ఏడేళ్ల మంగల్ తన ధర్మం తను నిర్వర్తిస్తూపోతున్నాడు!

ప్రస్తుతం ప్రధాన మంత్రి కార్యాలయాన్ని ఆక్రమించుకున్న 'వానరసేన'ని తరిమికొట్టే బృహత్కార్యంలో బిజీగా ఉన్నాడు మహారథి మంగల్‌సింగ్!

- టి.ఆర్. రావు

రామదాసును పరామర్శించటానికి వెళ్లాను. వాళ్ల నాన్న విశ్వనాథం నాకు బాగా స్నేహితుడే. తక్కిన పిల్లలకు కూడా మా ఇంట్లో మాలిమే.

నన్నుచూడగానే రామదాసు దుఃఖాన్ని ఆపుకోలేకపోయాడు. గొంతు పెగిలి మాటరాలేదు. 'ఊరుకో ఊరుకో ఏం చేస్తాం' అని ఎంత ఓదార్చినా అతడు చాలా సేపటికి కాని తేరుకోలేకపోయాడు. నిజమే ఇల్లంతా కళావిహీనమయింది. ఇక మళ్లీ ఆ ఇల్లు కళకళలాడదు.

'అంకుల్ నేను పొరపాటు చేశానేమోనని ఇప్పుడనిపిస్తున్నది' అని రామదాసు అన్నప్పుడు నేను వేదాంతం బోధించాల్సి వచ్చింది. అదేమిటి రామం, మన చేతిలో ఏం లేదు. కొన్ని కొన్ని ఇటువంటివి తప్పవు. ఎప్పుడో ఒకప్పుడు ఎవరి జీవితంలోనైనా ఇటువంటి సన్నివేశం తారసిల్లేదే. మన తప్పొప్పులు మన చేతుల్లో చాలావరకు ఉండవు అన్నాను.

అట్లా కాదు అంకుల్. పిల్లల్లో పెద్దవాణ్ణి నేను. ముందుగా ఇంట్లోంచి వెళ్లిపోయాను. చివరి క్షణంలో కన్నవాళ్లకు సంతోషం, సుఖం, శాంతి ఇవ్వలేకపోయాను.

'అట్లా ఆలోచిస్తే ప్రయోజనమేముంది?! నేను దేశంలో ఉన్నాను. ఊళ్లోనే ఉన్నాను. అయినా మా నాన్నగారు అంతిమ శ్వాస విడిచేప్పుడు నేను దగ్గరలేను. ఒక్కోసారి అట్లా జరుగుతుంది. మనం ఏం చేయలేము. నీవు బాగా చదువుకున్నావు. పేరు ప్రతిష్ఠలు సంపాదించుకున్నావు. ఈ పదేళ్లలో రెండుసార్లు వచ్చి చూసిపోయావు. అక్కడ నీ బాధ్యతలు అటువంటివి. నీవు ఈ దేశంలో ఉంటే అవేమీ సాధించలేక పోయేవాడివి కదా'! అని ఓదార్చాను.

మా అమ్మ నామీద ఎన్నో ఆశలు పెట్టుకుంది అంకుల్. మనవలు, మనవరాళ్లతో కాలం గడపాలనుకుంది. ఎవరైనా పిల్లలపై అలాటి ఆశలే పెట్టుకుంటారనుకోండి. నేను కూడా ఇట్లా

అనుకోలేదు. వచ్చేద్దామనే అనుకున్నాను. కాని పరిస్థితులు అట్లా బంధించి వేశాయి.

'నీవు మందులు తయారుచేసే పెద్ద సంస్థలో నీకైన ఒకస్థానం, గుర్తింపూ పొందావు. దాని ద్వారా మానవసేవ చేయగలుగుతున్నావు అది చాలదా? ఇప్పుడు ప్రపంచం ఒక పెద్ద ఊరులాగా అయిపోయింది. వెనకటిలాగా ఎక్కడికక్కడ ఉండిపోవాలంటే సాధ్యంకాదుకదా'! అని నచ్చచెప్పాను.


'మీరలా అంటున్నారు. అక్కడ ఒక యంత్రంలో నేనొక చిన్న బోల్టును. కంపెనీ వాళ్లు కోట్లు ఆర్జిస్తారు. కోట్లు ఖర్చు పెడతారు. ఒకటి కనుక్కుంటే దాని సైడ్ ఎఫెక్ట్స్ తెలుస్తాయి. అది పనికిరాదు. మళ్లీ దాన్ని మార్చాలి. దీనికి ఒక అంతూ పొంతూ ఉండదు.'

'ఇక్కడే ఉండిపోతే నీ కటువంటి అవకాశం అసలు ఉండేది కాదు కదా?'

'ఏమో చెప్పలేను. మన దేశంలో మాత్రం మనవాళ్లు ఎన్నో కనుక్కోలేదా? ఆశతో బతకడానికి అన్ని సాధనాలూ వాడుకోలేదా! నాది కేవలం అక్కడ ఒక ఉద్యోగం. వాళ్లకు నావల్ల ఎక్కువ లాభాలు లేవనుకుంటే వేరేచోటికి వెళ్లమంటారు. సరే ఇప్పుడు జిజ్ఞాస ఎందుకు లెండి?' 'నీది ఒక సెంటిమెంట్. ప్రస్తుత పరిస్థితులలో అటువంటి వాటికి విలువ లేదు. మళ్లీ బాల్యం ఒకసారి వస్తే ఎంత బావుండుననుకుంటావనుకో! దాని వల్ల ఏం ప్రయోజనం. అంతే అనుకోవాలి?'

'నిజమేననుకోండి కాని, మానవుడికి కొన్ని విలువలు కూడా ఉంటాయి కదా! అనుబంధాలు కూడా ఉంటాయి కదా! బాల్యమంటే గుర్తు వస్తున్నది. మా తాత సింగరాజుగారు సంసారం పోషించుకోవడానికి చాలా కష్టపడేవారు. అప్పటి రోజుల్లో పెద్దపెద్ద ఉద్యోగాలేవీ? చదువులేవీ? అయినా నాకు బాగా జ్ఞాపకం. సాయంకాలం అయ్యేసరికి మా పిల్లలం ముగ్గురమే కాక వీధిలో చుట్టుపక్కల ఇళ్లలోని పిల్లలు కూడా ఆయన చుట్టూ చేరేవాళ్లం. రోజూ ఉదయం పదకొండు గంటలకు వెళ్లి సాయంకాలం 5 గంటల దాకా ఏ తాలూకా ఆఫీసు దగ్గరో, రిజిస్ట్రేషన్ ఆఫీసు దగ్గరో లేదా పోస్టాఫీసు దగ్గరో కూచోని కాగితాలు, మహజర్లు, ఉత్తరాలు , మనిఆర్డర్లు రాసిపెట్టడం చేసేవారాయన. ఒక పావలా సంపాదించినా దాంతో పిల్లలకు మిఠాయి తెచ్చేవారు క్రమం తప్పకుండా. ఆయన ఎప్పుడు వస్తాడా అని వీధిలోకి ఎదురు చూస్తూ ఉండేవాళ్లం మేము. మా నాయనమ్మ ఆయన నడివయస్సులోనే చనిపోయింది. అందువల్ల ఆయన ఒక్కగానొక్క కొడుకుపైన పంచప్రాణాలు పెట్టుకొని బతికాడు. నేను ఒక్కక్షణం స్కూలు నుండి ఇంటికి రావడం ఆలస్యమైతే చాలా గాబరా పడిపోయేవాడు. మా అమ్మ కూడా ఆయన్ను తండ్రిలాగానే చూసుకునేది. ఇప్పుడు ఆ కాలం కాదు, ఆ పరిస్థితులు కావని మీరన్నా నేను సాధించింది ఏమిటి? అని నా మనస్సు బాధిస్తూ ఉంటుంది.


అది భయంకరమైన దృశ్యం. నేను వచ్చేసరికి అమ్మ కళ్లల్లో ప్రాణాలు నిలుపుకొని తీవ్రమైన అశాంతితో ఆశతో శూన్యంలోకి చూస్తున్నది. నాతో ఏమిటో చెప్పాలని ఆమె కోరిక. కాని ఏదో ఉద్వేగం వల్ల చెప్పలేకపోయింది. ఆమెకు కాన్సరు ఎందుకు వచ్చిందో తెలియదు. మా అమ్మ అని చెప్పటం లేదు. అటువంటి మంచివాళ్లు లోకంలో ఉంటారా అనిపిస్తున్నది. నేను చేయగలిగిన ఒకేఒక్క మంచిపని, ఆమెను ఒకసారి నాతో తీసుకునిపోయి పరీక్షలు చేయించగలిగాను. కాని చివర రెండు మూడేళ్లైనా ఆమె దగ్గర నేను ఉండలేకపోయాను. ఆమె నా దగ్గర ఉండగలగటం అసంభవం. ఆ లోకంవేరు. ఆ మనుషులు వేరు. అదీగాక, రజని, భానూ, మూర్తి ఇక్కడే ఉండిపోయినారు కదా. ఆమె వాళ్లను ఎలా చూడకుండా అక్కడే ఎలా ఉండిపోగలుగుతుంది? నేనే ఇక్కడకు రావాల్సింది! అక్కడ సంపాదించిన డబ్బు చాలు నాకు. ఇక్కడ సుఖంగానే బతకడానికి ఆ డబ్బు సరిపోతుంది. కాని రాలేకపోయాను. ఆశో, దురాశో తెలియదు. అక్కడ మూడుకోట్లు సంపాదించాననుకోండి. నా ఇద్దరు పిల్లలకూ, ఆవిడకూ నాకూ కలిపి నాలుగుకార్లు ఉన్నాయనుకోండి. ఏం లాభం. మా అమ్మకి, నాన్నకి నా ఐశ్వర్యం వల్ల ఏం ప్రయోజనం! అక్కడ అగస్టైన్, స్టీవార్ట్, ఫ్రాంక్లిన్, డేవిడ్ లు ఎంతో నేనూ అంతే వాళ్లకు. ఇక నా పిల్లలు ఇప్పటికే ఆ విలువలలో కలిసిపోయారు. ఇంకా మూడు నాలుగేళ్లు అక్కడే ఉంటే అక్కడి మనుషులే అయిపోతారు. ఇక్కడిది వాళ్లకు వేరేలోకం. ఈ కుటుంబాలు తెలీవు. ఈ విలువలు తెలీవు. అసలు ఇటువంటి మనుషులుంటారని కూడా తెలీదు. అదే మాకు సరైన శాస్తి అనిపిస్తున్నది. అంకుల్ ఒక విషయం చెపుతాను. నాకు ఐదేళ్ల తర్వాత తెలిసింది. నేను మొదట విదేశాలకు వెళ్లినప్పుడు మా అమ్మ రాముడు చల్లగా క్షేమంగా తాను చదవాలనుకున్నది చదివి ఇంటికి వస్తే చాలు, నేను బతికినంతకాలం ఒంటిపూట భోజనంతో ఉండిపోతాను అని మొక్కుకుందిట. అదీ ఆమె నాకు చెప్పలేదు. మీ ఇంటికి వచ్చినప్పుడు పిన్నిగారు చెప్పారు. ఇదంతా సెంటిమెంట్, మూర్ఖం అని కొందరనుకోవచ్చు. కాని ఆమె చివరి వరకూ వ్రతం పాటించింది. నాకు బాగా గుర్తు అంకుల్. పదిహేనేళ్ల వయసున నా కుడిచేతికి పుండ్లు లేచి మూడునెలలు ఆ చెయ్యి నేను ఉపయోగించుకోలేకపోయాను. రెండుపూటలూ ఆమె ముందు నాకు నోటిలో అన్నం కలిపి పెట్టి కాని తాను అన్నం తినేది కాదు. ఆమె పెద్దకోరిక కోరుకోలేదు కదా! తనకు తెలిసిన తన పూర్వులు గడిపిన కుటుంబ జీవితం ఆశించింది. ఆ మనుషులు చాలా కష్టాలు పడ్డారు. చాలా ఇబ్బందులు అనుభవించారు అని మీరనుకోవచ్చు. కావచ్చు. నా చిన్నతనంలో నేను కూడా చూశాను. మా తాత సింగరాజుగారికి అచ్చయ్యగారనే ఒక అన్న ఉండేవారు. ఆయనకు అరవైఏళ్లు వచ్చేసరికి కళ్లు కనిపించేవి కావు. ఆయన కుమారుడు నరసింహయ్యగారు అంటే మా పెదనాన్న బంధువులిళ్లల్లో ఏవైనా శుభకార్యాలు జరిగినప్పుడు ఆయన్ను తీసుకుని వచ్చేవాడు. ఆయనకు కళ్లు లేవు కదా! ఆయన ఏం చూస్తాడూ! ఏంచేస్తాడు? అనుకునేవాడు కాదు. ఇక భోజనాల దగ్గర ఆయనకు ముందుగా విస్తర్లో ఇది ఇక్కడ అది ఇక్కడ అని చెప్పి తినిపించి తాను ఎంతో వెనుకగా భోజనం చేసేవాడు ఆయన తండ్రి. అదీ వాళ్ల అనుబంధం. ఇప్పటి వాళ్లకు అది విడ్డూరం, ఎబ్బెట్టూ అనిపించవచ్చునేమో! కానీ మా పెదనాన్న పాటించిన విలువలవి. ఆయన ఎప్పుడూ కోపం తెచ్చుకున్నట్లు నేను చూడలేదు. ఎంత సహనం, ఎంత శాంతం, ఎప్పుడూ చిరునవ్వుతోనే ఉండేవారాయన. మీరనవచ్చు. అప్పుడు ఇన్ని మందులుండేవి కావు. ఇన్ని వైద్య సౌకర్యాలుండేవి కావు. ఇంత త్వరత్వరగా ప్రయాణ సౌకర్యాలు సాధ్యమయ్యేవి కావు. ఇతర ఊళ్లకు ఫోన్‌లో మాట్లాడాలంటే రెండుమూడు



గంటలు వేచి ఉండాల్సి వచ్చేది. ఇంతడబ్బు ఉండేది కాదు. నిజమే కావచ్చు. కాని ఇప్పుడు మందులు కొత్త కొత్తవి వచ్చినకొద్దీ రోగాలు కూడా కొత్తవి వస్తున్నాయి. ప్రయాణ సౌకర్యాలు వచ్చినా పరుగులు ఎక్కువైనాయి. సంపాదించినకొద్దీ కోరికలు పెరుగుతున్నాయి. అమెరికాలో లాస్‌వేగాస్ అనేచోట జూదమాడతారు. దానికోసం హోటల్లో బసలు ఏర్పాటు చేసుకుంటారు. ఇరవైనాలుగుగంటలు జూదం రకరకాల వినోద సాధనాలతో ఇంద్రలోకపు కొలువు విలాసాలతో జూదక్రీడ సాగుతూనే ఉంటుంది. ఇదంతా మానవుడు సాధించిన విజ్ఞానం. నాగరికత అనవచ్చా?

నాకు ఒక దృశ్యం అప్పుడప్పుడు జ్ఞాపకం వస్తూ ఉంటుంది. మా అమ్మమ్మగారి ఊరు పల్లెటూరు. ఒక్క ఎడ్లబండ్లు తప్ప వేరేమార్గం ఏమీ ఉండేది కాదు ఆ ఊరు చేరడానికి. నాకు పదేహేనేళ్లు వచ్చినదాకా కూడా అట్లానే ఉండేది. మా పెద్దతల్లిగారి ఊరికి మా అమ్మమ్మగారి ఊరి నుంచి మేము ఎడ్లబండ్లలోనే వెళుతూ ఉండేవాళ్లం. ఆ దృశ్యాలు ఇప్పుడు ఊహించను కూడా లేము. మధ్యలో తుమ్మలచెరువు అని ఒక పెద్దచెరువు పక్కనుంచి ఆ బండ్లు నడిచేవి. అప్పటికి కొంచెం పొద్దుఎక్కేది. ఎండ బాగా వచ్చేది కాదు. ఆ చెరువు దగ్గర మా చిన్నపిల్లలకు చద్దన్నాలు పెట్టేవాళ్లు. నిజంగా అది ఒక గొప్ప భోగం. మా పినతల్లి పిల్లలు, మా పెదతల్లి పిల్లలు కూడా ఉంటూ ఉండేవాళ్లు. ఆ చెరువు నీళ్లు ఎంతో చల్లగా, తియ్యగా ఉండేవి. మావేవు బాగా కారాలు తినేవాళ్లు. కొరివి కారం, గోంగూర, ఆవకాయలైతే తొందరగా చెడిపోవు అని చద్దన్నాలకు వాటిని జమ చేసేవాళ్లు. నోరంతా కారంగా కూడా ఉండేదేమో! ఆ చల్లటి తియ్యటి నీళ్లు మరింత చల్లగా, తియ్యగా ఉండేవి. చెరువు మధ్యలో తామరపూలుండేవి. వాటిమీద అప్పుడప్పుడే సూర్యకిరణాలు మెరుస్తుండేవి.

ఇదంతా ఎందుకు గుర్తు చేసుకుంటున్నానంటే అంకుల్, చెరువు నీళ్లు తియ్యగా, చల్లగా ఉన్నాయని అంతా ఎవరైనా తాగగలరా? అక్కడే ఉండిపోవాలని ఎవరైనా కోరుకుంటారా? అట్లానే మానవ జీవితంలో కూడా సుఖపడాలి కాని, సుఖాలవెంట పడకూడదు. సుఖాలు తరుముకుంటూ పోతే అవి చిక్కవు. అవి చేరువైనప్పుడు కోరుకోవాల్సిందే. సొంతం చేసుకోవాల్సిందే. కాని వాటితోనే లోకమంతా ఉంది అనుకోకూడదు. నేను అమెరికాలో ఓ




పదేళ్లు గడవగానే వచ్చివేయాల్సింది. ఇప్పుడా అవకాశం ఇంచుమించుగా లేకుండా పోయింది. మా పిల్లలు ఇక్కడకు రావడానికి సుతరామూ ఇష్టపడరు. ఇక్కడ ఇమడలేరు. చదువులు కష్టం. పెళ్లిళ్లు కష్టం. ఇప్పుడక్కడ మా పరిస్థితి ఏమిటంటే మా పిల్లలు ఇండియా దేశం నుంచి వచ్చిన వారితో జీవిస్తే చాలు. ఆ వ్యక్తి ఏ భాష, ఏ రాష్ట్రం, ఏ కులం అయినా పరవాలేదు అనుకుంటాం. కాని అదీ జరగటం లేదు. ఇక్కడ పుట్టి ఇక్కడ పెరిగినవాళ్లు ఇక్కడ ఉన్న వాళ్లలాగే అన్ని విషయాలలోనూ ప్రవర్తించాలని కోరుకుంటారు. వాళ్లలోనే కలిసిపోతారు. అది న్యాయం కూడానేమో! అన్నాడు రామదాసు.

'కాలానికెవరూ ఎదురీదలేరు. మనం చేసేదేముంది?' అన్నాను నేను. 'నిజమే, కాని కాలం ఎక్కడో మనకన్నా వేరుగా లేదు. మనుషులనుబట్టి కాలం మారుతున్నది కాని కాలాన్నిబట్టి మనుషులు మారుతున్నారా అని నా సందేహం' అన్నాడు రామదాసు.

ముందు మనుషులు కాలాన్ని మారుస్తారు. తర్వాత కాలమే మనుషుల్ని మారుస్తుంది. ఇందులో విచారపడవలసింది ఏమీ లేదు. అప్పుడూ విలువల్ని పాటించేవాళ్లున్నారు. ఇప్పుడూ ఉన్నారు. మనిషి మార్పు కోరకపోతే ఇంత శాస్త్రవిజ్ఞానం సాధ్యమయ్యేదా? ప్రపంచంలో తనదేశం కాక ఇంకా ఇన్ని దేశాలున్నాయని తెలిసేదా? దేశాంతరయానంలాగా ముందుముందు గ్రహాంతరయానం కూడా సాధ్యమేనంటారు శాస్త్రవేత్తలు. ఈ మధ్యలో పత్రికలో చదివాను. రోదసిలో పర్యాటక వినోదకేంద్రం త్వరలో సిద్ధం కాబోతున్నదట. అప్పుడే 'బుకింగ్' కూడా ప్రారంభించారుట. ఇదంతా మనకెందుకు? మనం శావల్యాపురంలోనో, సంతమాగులూరులోనో ఉందామంటే సాధ్యపడుతుందా? ఇరవైఏళ్ల కిందట రేడియో అంటే భోగవిలాసంగా ఉండేది. ఇప్పుడు ప్రతి పల్లెటూరులోనూ టి.వి. కూడా ఉంటున్నది. కాబట్టి మనిషి కాలాన్ని మార్చినా, కాలం మనిషిని మార్చినా మానవ జీవితంలో మార్పులెన్నో వస్తున్నాయి. మన కళ్లముందే కుటుంబం ఎన్నో మార్పులకు లోనైంది కాబట్టి వీటికి సంతోషించాలి కాని బాధపడకూడదు' అన్నాను.

'ఇవన్నీ నిజమే కాని తీరుబాటు, సుఖసాధనాలు, సౌకర్యాలు ఎక్కువైనకొద్దీ మనిషి ఇంకా మంచివాడు కావాలి కాని కుంచించుకుని పోకూడదు. బావిలో నీళ్లు తోడుకునే శ్రమతప్పితే సంతషమే కాని నల్లాల్లో నీళ్లు రాకపోతే ఏం ప్రయోజనం! ఇప్పుడిక్కడ ఆ పరిస్థితులే చూస్తున్నాను నేను. అందుకే అక్కడ అలవాటు వద్ద 'సెకండ్ జెనరేషన్' (రెండో తరం) పిల్లలు ఇక్కడకు రారు'.

'రాకపోనీవయ్యా. ఈ సమస్య రెండు తరాలుంటుంది. తరువాత ఉండదు. మనిషి మారిపోవాలని ఆశపడతాడు. ఆరాటపడతాడు. మారిపోతే ఏమవుతుందోనని భయపడతాడు. ఈ కొట్టుమిట్టాడటం, సందిగ్ధంలోనే ఏదో పోగొట్టుకున్నట్లు ఎవరికీ కానట్లు బాధపడతారు అంతే'నని సర్ది చెప్పాను.

'నిజమే అంకుల్ కాని మనిషికి కొన్ని పాతుకుపోయిన విశ్వాసాలు, వందల ఏళ్ల అలవాట్లు ఉంటాయి. మన అమ్మమ్మో, నాయనమ్మో జుట్టు కత్తిరించుకుని చిన్నపిల్లల్లాగా డ్రెస్సు వేసుకుంటే ఎబ్బెట్టుగా ఉంటుంది కదా! అమెరికాలో అట్లా ఉండదు'.

నువు చెప్పేది ఎలా ఉందంటే దీక్షితులుగారని ఒక కవి 'జుట్టూ బొట్టూ పెట్టుకొని, కళ్లకు కాటుక దిద్దుకొని ఆడవె ఆడవె అమ్మణ్ణీ' అని ఎప్పుడో ఏభైఏళ్ల కిందట రాశాడు. ఇప్పుడు మన దేశంలోనే బొట్టూ, కాటుకా చిన్న పిల్లలకు మానేశారు. నా స్నేహితుడు పాండురంగారావు అనేవాడు. ఆడపిల్ల అంటే ఇంటికెంత అలంకారం. ఎంతముద్దు, ఎంత మురిపెం, కాళ్లకు అందెలు, జడకు జడగంటలూ, ముఖాన తిలకం, పావడా, ఎంత అందం, ఎంతహొయలు అని ఇప్పుడవన్నీ వెనుకటికాలం కథలైనాయి. అయితే ఏమాయె -

'ఆడపిల్లలే వద్దనేంత వరకూ వచ్చిందిరా' అన్నాడు రామదాసు. 'ఆడపిల్లలు లేంది, మగపిల్లలెక్కడనుంచి వస్తారయ్యా'?!

'క్లోనింగ్ వచ్చింది కదా జెనెటిక్స్ విప్లవం వచ్చి అది కూడా సాధిస్తుందేమో'అన్నాడు రామదాసు రానీ, వస్తే మంచిదే అన్నాను నేను.

■